

# శ్రుతి తప్పిన బ్రతుకు

"తప్పక మీరు పదిరోజుల్లో వస్తారు కదూ?" కంపార్టుమెంటు కిటికీలోనుంచి భర్త చేతినిపట్టుకుని అడిగింది రజని.

"తప్పక రావలసినంత కర్మ నాకేమిటి గనుక? రాకుండా ఉండగలనా!"

చకితగాబోయిన రజని చల్లగా నవ్వేసింది పండిన మొగలిరేకుల్లాంటి ఆమె చెక్కిళ్లలో గులాబులు దోబూచులాడినాయి. ఎదురుసీట్లో మూలగా కూర్చుని సిగరెట్ కాల్చుకుంటున్న మిలిటరీ ఆఫీసరుగూడా నిశ్శబ్దంగా నవ్వుకున్నాడు.

"మీకోసం ఎదురు చూస్తుంటాను."

"నీయిష్టమొచ్చినట్లు చేయిగాని ఆరోగ్యం మటుకు జాగ్రత్త. మనస్సులో దిగులేమీ పెట్టుకోకుండా ప్రశాంతంగా ఉండాలనిచెప్పాడు డాక్టర్. నాకోసమైనా.....ప్లీజ్!"

రజని గబుక్కున ముందుకు వంగి నెమ్మదిగా "సర్! ఇది బెడ్‌రూమ్‌గారు. ప్లాట్‌ఫారం.....

"ప్లీజు" అంది. ఇద్దరూ ఫక్కున నవ్వబోయి అది ప్లాట్‌ఫారం అన్న విషయం స్ఫురించి నిశ్శబ్దంగా నవ్వుకున్నారు.

ఫ్లాస్కునిండా కాఫీపోయించి తెచ్చి రజనికిచ్చాడు చంద్రశేఖరం.

గార్డు ఈలవేశాడు.

"నిన్ను ఒక్కదాన్నే పంపవలసి వచ్చింది. జాగ్రత్తసుమా! మీ అన్నయ్య బెజవాడ వచ్చి కలుసుకుంటానన్నాడుగా?"

"ఫర్వాలేదులెండి. జాగ్రత్తగానే ఉంటాను."

ఇంజను కూతకూసి పట్టాలమీద దొర్లింది. రజని మనస్సు కోతపడి చంద్రంచుట్టూ పరిభ్రమించింది. రెండు స్టేషన్లు వెనుకబడిపోయినాయి. దిగువ స్టేషనులో కంపార్టుమెంటులో ఉన్న మూడో ఆసామీ దిగిపోయాడు. కాకీదుస్తుల్లో ఉన్న మిలిటరీ ఆఫీసరు కిటికీ వైపు తిరిగి కూర్చుని సిగరెట్ కాల్చుకుంటున్నాడు. ఒక గంట గడిచిపోయింది. మొదట్లో మూడవ మనిషి దిగిపోగానే బితుక్కు

## శ్రుతితప్పిన బ్రతుకు

మన్న రజని కొంచెం ధిటవు తెచ్చుకొని బేగ్ లోంచి పుస్తకంతీసి చదువుతూ కూర్చుంది.

తిరిగీ ఒక గంట గడిచిపోయింది. మిలిటరీ ఆఫీసరు ఒక కునుకుతీసి లేచాడు. డ్రెస్సింగ్ కంపార్టుమెంటులోకి వెళ్ళి ముఖం కడుక్కుని తిరిగి వచ్చాడు. రజని నవలలో మునిగిపోయింది. అతను బుట్టలోంచి రెండు ఏపిల్‌పండ్లు తీసి కొంచెం తటపటాయించి చివరికి "మేడమ్" అని పిల్చాడు రజని నుద్దేశించి.

రజని తల పైకెత్తి చూసింది.

"చూడండి, మేడమ్! ఏమీ అభ్యంతరం లేకపోతే ఈ రెండు యాపిల్ పండ్లూ..."

"నోప్లీజ్. థాంక్స్."

"సారీ!" అతని ముఖం గంభీరంగా మారిపోయింది.

కిటికీ దగ్గరగా కూర్చుని ఏపిల్‌తింటూ తింటూ సగంలో యిటుతిరిగి "చూడండి! నేనూ వివాహితుణ్ణే. నాగురించి మీరేమీ మనస్సులో అనుమానం పెట్టుకోవద్దు. మిమ్మల్ని మేడమ్ అని పిల్చాను. నేను నిజంగా తలచింది గూడా అదే. కాని మీరు ఒక్కమాటతో నా మనస్సుని గాయపరిచారు" అన్నాడు.

"క్షమించండి. మీరింత తీవ్రంగా భావిస్తారనుకోలేదు. ఐ యామ్ సారీ!"

"క్షమించడానికేముందండీ! ఈస్థితిలో మిమ్మల్ని చూస్తే కలిగే భావం అది. ఒకప్పుడు మీ కళ్లలో చిలిపితనం చిందులువేసి ఉండవచ్చు. చెక్కిళ్లలో రోజాలు విరబూసి ఉండవచ్చు. ఉత్సాహం మీ అవయవాల్లో అవ్యవహితంగా ఉరకలు వేసి ఉండవచ్చు. కాని పరిణామ సూత్రానుగతికమైన జీవితంలో మీరు మరో అడుగు ముందుకువేసి మరో మెట్టుపైకెక్కారు. ఇప్పుడా చిలిపితనాన్ని, బుగ్గల్లోని ఎరుపునీ, ఉత్సాహాన్నీ సమ్మిళితంచేసి రూపకల్పనచేసి ప్రాణప్రతిష్ఠ చేస్తున్నారు. యజ్ఞంచేసిన సోమయాజికి లభించే ఒకవిధమైన పెద్దరికం లాంటిది ఇప్పుడు మీకు లభించింది. మాతృమూర్తి గాబోతున్న మిమ్మల్ని ఒక విలాసవతిని చూసే రీతిగా ఏపాటి సంస్కారమున్నవాడైనా చూడలేడు."

రజని నివ్వెరపోయి చూస్తూ ఉండిపోయింది.

"ఈమాత్రపు యాపిల్ మీరు కొనుక్కోలేరనిగాదు. పండు ఇచ్చి ఆదరిద్దామని. అంతే."

రజని అప్రయత్నంగా చేయిజాపింది.

అతడు యాపిల్ ఆమెచేతిలో పెడుతూ "పండులాంటి బిడ్డను కని ఆయన్ని సంతోషపెట్టండి" అన్నాడు.

రజని యాపిల్‌ను సీటుమీద ఉంచి ఫ్లాస్కులోని కాఫీ గ్లాసులోపోసి ఎదుటి సీటుమీద పెట్టి "ఈ కాఫీ తీసుకోండి" అంది.

అతడు నవ్వుతూ "ఋణం తీర్చేస్తున్నారన్నమాట. బాగుంది" అంటూ కాఫీ త్రాగి గ్లాసు కడిగివేసి అక్కడపెట్టి తిరిగి కిటికీ వైపుతిరిగి సిగరెట్ ముట్టించుకున్నాడు. రజని తనూ కాఫీ త్రాగి నవల చదువుతూ చదువుతూ తలెత్తి అతనివంక చూసింది. ఎక్కడో చూసిన జ్ఞాపకం లీలగా కదిలింది. విశాలమైన నుదురు. దిగంతాలవరకు ప్రయాణంచేసి అలసిపోయి లుంగలు చుట్టుకుంటున్న ఆలోచనలు ఆ నుదురులో స్పష్టంగా కనిపిస్తున్నాయి. సన్నని మీసకట్టు క్రింద విరిసీవిరియని పెదవులు చిరునవ్వును సూచిస్తున్నాయి. తనూ వివాహితుడేనట! దూరంగా ఉన్న తన భార్యను గురించి, ఆమెతోడి దీర్ఘవియోగాన్ని తలచి ఆలోచించి అలసిపోయాడేమో! భార్యకు దగ్గరవుతున్నానన్న సంతోషమే ఆ నవ్వేమో! కావచ్చు ననుకుంది రజని. అడగడానికి సాహసం చాల్లేదు.

బెజవాడ ప్లాట్‌ఫారంమీద బండి ఆగగానే



**ఇది మంచి. ఇది చెడు అని శాశ్వతంగా నిర్ణయించడం సాధ్యంకాదు. వాటిని నిర్ణయించడానికి ఉపకరించే పడిగట్లు పరిస్థితులను బట్టి మార్పు చెందవచ్చు. మంచి అని గాఢంగా నమ్మినది చెడుగా పరిణమిస్తుంది ఒకొక్కప్పుడు. అప్పుడయినా నిందను భరించగలదు మానవ హృదయం. క్షమను కాదు.**

రజని కంపార్టుమెంటులోంచి దిగి అన్నయ్య కోసం దిక్కులు చూసింది. అన్నయ్యకు బదులు రంగన్న కనిపించాడు. "అయ్యగారు అర్జంటుగా క్యాంపుకి వెళ్లాల్సి వచ్చిందటమ్మా. అందుకని నన్ను పంపించారు" అని సమాధానంకోసంఎదురు చూడకండా బండిలోకి ఎక్కి సామాను దింపేశాడు. రజని అతనితో వెళ్తున్నానని చెబుదామనుకుంది. కాని తమకు ఏం సంబంధం? అదీగాక సంఘంలో క్రొత్తగా వచ్చిన ఆచారాల్ని, మర్యాదల్ని వంట బట్టించుకోలేని రంగన్న మరోలా అనుకుంటాడేమో! అనుకునితీరతాడనిగాదు. అవకాశంమటుకు ఉంది! చివరికి చెప్పకుండానే గుంటూరు బండి ఆగే ప్లాట్‌ఫారంవైపుగా వెళ్లిపోయింది. రంగన్న సామాను గొడవలో పడి ఇదంతా పట్టించుకోలేదు.

రాత్రి తొమ్మిది గంటలకు ఇంటికి చేరిన రజనిని వదిన అనూరాధ ముసిముసి నవ్వులు నవ్వుతూ ఆదరించింది. "అబ్బో! పెద్దదానివై పోతున్నావు సుమా!" అంటూ పరాచికాలాడింది. అన్నిటికి మెదలకుండా ఉన్న రజనిని చూసి "సిపాలకం చూస్తేనే తెలుస్తుంది—చంద్రం అన్నయ్యని ఎంత బాధపెడుతున్నదీసీ" అన్నది.

రజని పెదవులు విప్పీ విప్పనట్టుగా నవ్వి "అవునవును! గడపలో కాలుపెట్టావో లేదో ఆడబిడ్డ ఆరళ్ళు ఆరంభించావ్. అందుకే ఆయన్నిగూడా తీసుకువద్దామనుకుంటే దిక్కుమాలిన ఉద్యోగాలు అవసరం వచ్చినప్పుడుమటుకు సెలవు దొరకదు. ఎదుట బెట్టుకొని విచారిస్తే ఎవరు ఎక్కువ బాధపెడుతున్నదీ, పడుతున్నదీ తెలిసేది. అది సరేగాని అన్నయ్యని పిలుచూసి మరీ క్యాంపుకి పంపించావేం, వదినా?" అంది.

"అయ్యో తల్లీ! ఇంతలోనే మతిమరుపా! ఇప్పుడేగదమ్మా చెబుతున్నావు— అవసరం వచ్చినప్పుడు మటుకు సెలవు దొరకదని. కాకపోతే దానికి 'అప్పుడే ఆఫీసులో కొంపలంటుకుపోయేంత పని తగలబడుతుంది' అని చేర్చుకుంటే నీ నిష్ఠూరాలకు సమాధానం నీకే తెలుస్తుంది, తల్లీ! అదీ సంగతి. ముందు నీవు లేచి స్నానం చేయి. పద" అంటూ తానులేచి వంటింట్లోకి వెళ్లింది.

మూడో రోజున గోపాలరావు వస్తూనే చెల్లెల్నిచూసి, విరగబడిపోయాడు సంతోషంతో.

అతని విరగబాటును చూసి రజని "మరీ యేమిటన్నయ్యా చిన్న పిల్లాడికి మల్లే?" అని మందలింపుగా అంది.

గోపాలరావు కాఫీగ్లాసు టేబిల్‌మీదపెడుతూ "రజనీ! ఈ సంతోషంకోసంగాదూ నేను అందరితోటి, చివరకు అమ్మా నాన్నతోటి తగవు పెట్టుకుంది? ఈనాటికి నీవు అభ్యుదయ భావాల్ని అర్థంచేసుకుని స్త్రీగా నీజీవితాన్ని సార్థకపరుచుకుంటున్నావు. బ్రతుకంటే బాధావేదనల వాహినిగాదు. వైయక్తికమైన మనోగతిని బట్టి సుఖసంతోషాల సోనగూడా అవుతుంది అని రుజువు చేశావు. బ్రతుకంతా కన్నీటి కథగా నడుపదలుచుకొన్న దానికి కన్నబిడ్డల ఆట పాటల్లో తన్మయత్వం చెందే మార్గానవడ్డావు. జీవితంలో కుసుమించని కాంక్షలతో, ఫలించని మమతలతో నిర్లిప్తత అలముకొన్న నీముఖాన్ని చూస్తూ గడపాలి గాబోలునని ఎంత ఆరాటపడ్డాను, రజనీ! నామాట మన్నించి నెగ్గించావు. నీ జీవితాన్ని రకరకాల సౌరభాలు వెదజల్లే పూలతోటగా తీర్చి దిద్దుకున్నావు. నాకింతకంటే సంతోషం కలిగించేదేముంటుంది, రజనీ" అంటుంటే చెక్కిళ్లమీదుగా రెండు అశ్రు బిందువులు నిశ్శబ్దంగా జారిపోయినాయి.

ఆమె హృదయం కృతజ్ఞతతో తొణికిసలాడింది. 'మోడైపోయిందనుకున్న తన జీవితానికి అన్నయ్య దోహదం కల్పించకపోతే, తన బ్రతుకు పచ్చగిల్లేదే కాదు. తను జీవితంలో పచ్చగా ఉండాలి అని అన్నయ్య ఎంత త్యాగం చేశాడు! ఎందరికి విరోధి అయ్యాడు! అయినా ఈ నాటికీ తన్నెంత ఆప్యాయంగా మన్నిస్తున్నాడు! ఈ రకమైన త్యాగం, సహకారాల్లో హాయి ఏమిటో ఆదికర్తకే అనుభవైకవేద్యం. తాను కర్మ. క్రియవల్ల ఉద్భూతమైన ఫలితానుభవమే తనవంతు. తనవంతుకు వచ్చింది మోడు చిగురించినప్పటి కళ.' రజని కళ్ళు తుడుచుకొని గోపాలానికి నమస్కరించింది.

రెండు రోజులు హాయిగా కబుర్లలో గడిచి పోయాయి. ఆరోజు గోపాలరావు భోజనంచేసి క్యాంపుకు వెళ్లిపోయాడు. అనూరాధా, రజనీ హాల్లో కూర్చొని విశాఖపట్నం ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. వాకిట్లో పోస్టుమన్ కేకవిని అనూరాధవెళ్లి తీసికొంది. అది రజనికి. నవ్వును దాచుకుంటూ వచ్చి కవరు రజని చేతుల్లోపెట్టి "పని ఉంది, రజనీ! ఇప్పుడేవస్తా" అని లోనికి వెళ్లిపోయింది అనూరాధ. రజని కవరును అటూ యిటూ త్రిప్పి పరకాయించి చూసింది. దస్తూరి ఎక్కడా పరిచయమైనదిగా లేదు. కవరు విప్పి ఉత్తరం తెరిచింది. "ప్రియమైన రజనీ!" ఆమె నిర్ఘాంతపడింది. అపరిచితమైన దస్తూరి. అత్యంత పరిచయాన్ని సూచించే సంబోధన విచిత్రంగా ఉంది. అయితే ఉత్తరం చదువుతు [illegible] ఆమె ముఖం పాలిపోయింది. చివరకు ఉత్తరం చేతబట్టుకొని తన గదిలోకి వెళ్లిపడింది రజని. గుండెలను పొంగించే సంతోషం ఒకచెంప. హృదయాన్ని క్రుంగించే ఆవేదన ఒకప్రక్క. 'తన మేనబావ— చిన్నతనంలో పెళ్లయింది మొదలు తిరిగి కంటబడని స్నేహితుడు—కుటుంబ వైరాలమూలంగా తనను వదిలివేశాడనుకున్న — యుద్ధంలో చనిపోయాడని నిర్ణయించుకున్న తన ప్రథమభర్త తిరిగి వస్తున్నాడు.' ఇదీ ఆమె గుండెను పొంగిస్తున్న సంతోషం. చిన్నప్పుడే మెళ్లో తాళిగట్టి, కుటుంబవైరాల మూలంగా ఆ తాళిని ఎగతాళిగా చేసి, తన ప్రాణం విసుగెత్తించి, మరణించాడని తాము నిర్ణయించుకోడాని కాస్కారమైన పరిస్థితుల్లో ఇరుక్కుని, తీరా ఇప్పుడు తాను తిరిగి వివాహితయై బిడ్డనెత్తుకోబోతూంటే "నేను బ్రతికే ఉన్నాను. నువ్వేకావాలి. ఇదిగో వస్తున్నాను" అని వ్రాస్తాడు. ఇదీ ఆమె హృదయాన్ని క్రుంగిస్తున్న ఆవేదన. ఏమిటీ విపరీతం? ఎలా దీన్ని ఎదుర్కోవడం? రెండు చేతుల మధ్య తల నిరికించి గట్టిగా పట్టుకుని కూర్చుంది. "రజనీ" అంటూ పిలిచిన అనూరాధ పిలుపువిని ఉలిక్కిపడింది రజని.

"ఏమిటి, రజనీ! అన్నయ్య దగ్గరనుంచేనా?"

"ఊ."

"ఏం? అన్నయ్యకి ఆరోగ్యం బాగాలేదా?"

"బాగానేఉంది—రేపు వస్తున్నారుగూడాను."

"ఇంకా ఏమిటో అనుకున్నాను. ఏమైంది, రజనీ? అలా అయిపోయావ్!"

రజని బావురుమంది. అనూరాధ దగ్గరికి పోగానే ఆమె చేతిలో ఉత్తరంపెట్టి తాను మంచంమీద వాలిపోయింది.

ఉత్తరం చదువుతున్న అనూరాధ ముఖంలో క్షణక్షణానికీ కవళికలు మారిపోతున్నాయి. ఉత్తరం పూర్తిగా చదివి ఆమెగూడా మ్రాన్పడిపోయింది. రజనిని ఓదార్చాలనిగూడా తనకు తోచలేదు. గంటలు గడిచిపోతున్నాయి. ఒకరినొకరు పలుకరించుకోవడంలేదు. ఒకరివంక ఒకరు చూచుకోవడంగూడా లేదు. రజని మంచం మీద పడుకుని ఆలోచనలలో కూరుకుపోయింది. పాలవాడు పెట్టిన కేకకు అనూరాధ తెప్పరిల్లి లేచివెళ్లి పాలుపోయించుకొని, ఆ పాలవాడిని ఆఫీసుకువెళ్లి ఒక జవానును ఇక్కడికి పంపమని చెప్పి పురమాయించి తాను కాఫీ పొయ్యి మీదపడేసింది. కాఫీ తయారు కాగానే రజనీ, అనూరాధా కాఫీలు త్రాగి కూర్చున్నారు. ఇంతలో జవాను వచ్చాడు. అతనిద్వారా అర్జెంటుగా తిరిగి రమ్మని భర్తకు కబురంపింది. రజని పడుతున్న మనోవేదనను చూసి అనూరాధ రాత్రంతా నిద్రకాచి ఆమెను కాచుక్కూర్చుంది.

మరురోజు ఉదయం కాంపునుంచి హడావుడిగా తిరిగివచ్చిన గోపాలరావు విజయ్ రజనికి

చోడా కోటేశ్వరరావు

దేశశక్తి
మీపైన
ఆధారపడి ఉంది


నెర్విటాల్

నరముల బలహీనతకున్నూ, రక్త
పోటునకున్నూ రామబాణము. అను
భవ యుక్తముగా చేయబడినది
8 ఔ. సీసా 5-75 పోస్టేజి 1-75
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.



GLADSTON AGENCIES
KAKINADA

ఎయిర్ - కింగ్ జేబు రేడియో
జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పనిచేస్తుంది. అన్ని భాగములు గ్యారంటీగా జపానులో తయారైనవి. పి



షిష ప్రకారం ఎక్కడనైనా సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచ మందలి ప్రతి స్టేషను స్పష్టముగా వినబడునట్లు గ్యారంటీ ఇవ్వబడింది. వాడేందుకు సర్వసిద్ధంగా పంపబడుతుంది. అమూల్యమైనది, అందమైనది. తేలికైనది. సబ్బుపెట్టె మాదిరి చిన్న సైజుది. 3 సంవత్సరముల గ్యారంటీ. డీలక్స్ రకం నం. AM 55 - వెల: రు. 45/50. వి. పి. పి, ఛార్జీలు రు. 4/-. రేడియోకు లెదర్ కేసు రు. 5/-. ఉత్తరాలు ఇంగ్లీషులోనే మాత్రమే.
INDOJAP ARTS (APW-49)
P.O. Box 1248, DELHI-6.

# శ్రుతితప్పిన బ్రతుకు

వ్రాసిన ఉత్తరంచూచి నిర్విణ్ణుడై పోయాడు. 'విజయ్ బ్రతికే ఉన్నాడా? యుద్ధంలో చనిపో లేదా? మరి బాంబింగ్‌లో చనిపోయాడని ఎలా తెలియపరిచారు? అయితే తానైనా జాబు ఎందుకు వ్రాయలేదు? రజనిని ఇబ్బందిలో పెట్టడానికా? ఎంత బి. ఎ. చదివినా, ఎన్ని అభ్యుదయ భావాలను ఆకళింపు చేసుకున్నా తాను సరిగా ఎరుగని తన భర్త బ్రతికే ఉన్నాడని తెలిసినంత కాలం— తనను ఏలుకోడని తెలిసిగూడా తిరిగి వివాహానికి అంగీకరించని రజని తన మొదటి భర్త బ్రతికే ఉన్నాడని తెలిసి ఎంత క్షోభ ననుభవిస్తుంది! ఈ విపత్కర పరిస్థితిని ఎలా దాటుతుంది? ఎలా?.... ఎలా?......?'

"ఏమండీ?"

"రాధా! ఏమిటీ చేయడం? రావద్దని టెలిగ్రాం ఇస్తాను."

"ఉత్తరం సరిగా చూడండి."

"ఈ సాయంత్రానికి ఇక్కడికి వస్తాడా! అయితే ఈపాటికి సగం దూరం వచ్చే ఉంటాడు. నేను స్టేషనుకువెళ్లి విషయమంతా చెప్పి, అటునుండి అటు వెనక్కి పంపివేస్తాను."

"ప్రయోజనం?"

"రజని ఎదుటబడితే ఏమవుతుందో?"

"ఉత్తరం రజనిపేరే వచ్చింది. ఆమె చదువుకుంది."

"స్కాండల్! తగుదునమ్మా అని ఇప్పుడు బయల్దేరాడు."

"ఇప్పుడు మనం ఏమిచేసీ ఏమీ లాభంలేదు. రజనితో ఆలోచించండి."

గోపాలరావు గదిలోకి వెళ్లిచూశాడు. రజని ముఖంలో ఏ భావాలూలేవు. ప్రశాంతంగా ఉంది. అతడు కొంత స్తిమితపడ్డాడు.

"రజనీ! ఉత్తరం చూశావుగా?"

"ఆ."

"మరేం చేదామంటావు?"

"చేసేందుకేముందన్నయ్యా! సాయంత్రానికి వస్తానన్నాడుగా?"

"వస్తే?"

"వస్తే ఏముంది! వస్తాడు. జరిగింది తెలుసుకుంటాడు."

"ఇదంతా అవసరమా అని? నీకు మనసులో బాధగా ఉండదా, రజనీ?"

"నాకు బాధగా ఉం ంటుందని బంధుత్వాన్ని చెరుపుకుంటావా? నేనెలాగూ పరాయిదాన్నే. నన్ను కాస్సేపు మరిచిపోయి ఆలోచించన్నయ్యా. చనిపోయాడనుకున్న మేనత్తకొడుకు బ్రతికి వస్తే స్టేషనులో దిగినవాణ్ణి అటునుంచి అటు పంపితే బాగుంటుందా?"

"బాగేమిటి, రజనీ? నీ బాగుని గురించి అసలు వాడేమైనా ఆలోచించాడా?"

"అక్కర్లేదు అనుకున్నవాడు ఇక బాగుని గురించి ఆలోచిస్తాడా! చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుయుందని తెలుసుకుంటాడు. రానీయ్!"

"వాడనకి గాదమ్మా. నాకు వాడు ముఖ్యమా, నీవు ముఖ్యమా?"

"ఇప్పుడు ఆయన వస్తే నన్ను తీసిపారేస్తావా నీవు?"

"అదిగాదమ్మా! ఇది చంద్రానికి తెలిస్తే బాగుంటుందా అని?"

"ఆయన బుద్ధి అంత సంకుచితమైతే అసలు నన్ను వివాహం చేసుకునేవాడా!"

"సరే, రజనీ! నీకేమీ కష్టం కలగదంటే అలాగే రానిస్తాను" అని బయటికి వెళ్లిపోయాడు.

బండిదిగిన విజయ్ జట్కా మాట్లాడుకొని వెళ్లవలసినచోటు చెప్పి ఎక్కి కూర్చున్నాడు. బండి కదిలింది. ప్రొద్దు గ్రుంక వస్తున్నది. అతని మనస్సులో ఏవేవో ఆలోచనలు, సంతోషాలు, విచారాలు ఆషాడమేఘాల్లాగా క్రమ్ముకుంటూ, విచ్చిపోతూ కదిలిపోతున్నాయి. 'రజని ఈ పాటికి బాగా ఎదిగి దంతపు బొమ్మలా ఉంటుంది. తనకా పట్టింపుల్లో, సాధింపుల్లో రజని సంగతే జ్ఞాపకం లేకపోయింది యుద్ధంలో గడిచిపోయిన యీ అయిదు సంవత్సరాలూ యుద్ధశక్తిదిగా శత్రువుల చేతుల్లో ఉన్న నా సంగతులేవీ తెలీక ఎంత క్రుంగిపోయిందో! తన మొన్నటి ఉత్తరం చూసుకుని, తన జీవితం చూసుకుని ఎంత ఉత్తేజం పొందిందో!' బండి కుదుపు ఇచ్చి ఆగిపోయేసరికి ఉలిక్కిపడి తేరుకున్నాడు. బండివాడు ఎవరినో వాకబు చేస్తున్నాడు. ఆ వ్యక్తి బండి వెనుకగా అంత దూరంలో వస్తున్న వ్యక్తికేసి చూపించి "ఆయనే నీవడుగుతున్న గోపాలరావుగారు" అన్నాడు. తాను తిరిగి చూసేసరికి ఆవ్యక్తి దగ్గరికి వచ్చాడు. విజయ్ తలమీద టోపీతీసి—

"ఒరేయ్! గోపీ!" అని కేకపెట్టాడు.

అందుకున్న గోపాలరావు ఒక్కక్షణం తేరిపారచూచి, "ఇదేనా రావడం! ఎక్కణ్ణుంచి" అని అడిగాడు.

"అవును. ఇదేరావడం. కలకత్తానుండి సరాసరి ఇంటికి వెళ్లి అక్కడినుంచి ఇటు బయలుదేరాను." అంటూ గోపాలరావు ముఖంవంకచూసి "గోపీ! ఉత్తరంలో రాశానుగా క్షమించమని? ఇంకా కోపం పోలేదా?" అన్నాడు దీనంగా.

"కోపంలేదు, ఏమీలేదు. సరేగాని బజార్లో కబుర్లేమిటి? బండెక్కు వెడదాం" అన్నాడు గోపాలరావు.

బండి ఒక మలుపు తిరిగి చిన్న డాబాముందు ఆగింది. బండిదిగిన విజయ్ కళ్లు రజనికోసం గాలించి ఉస్సురని వ్రాలిపోయినాయి. గుమ్మంలోంచి తలవంచుకుని వస్తున్న విజయ్‌ను చూసి రజని హృదయం లయ తప్పింది. గుమ్మం

దాటి లోనికివచ్చి తలయెత్తిన విజయ్ ఆశ్చర్యంలో మునిగిపోయాడు.

"మేడమ్! మీరు......"

రజని తిరుగు జవాబివ్వాలనిగూడా అనుకోలేదు. అలాగే నిర్ఘాంతపోయి చూస్తున్నది.

"గోపీ! వీరు......"

"నీతోహా తప్పు, విజయ్! ఆమే రజని."

వచ్చని విజయ్ ముఖం గబుక్కున వల్లబడి క్రమంగా పాలిపోయింది. గుండెల్లో బల్లాన్ని కసిక్కునదించి మెలేసి లాగినప్పుడు విలవిలలాడే ప్రాణం ఘోష అతని అనుభవంలోకి వచ్చింది. కాళ్ళ తేలిపోయి కుర్చీలో కూలబడ్డాడు. అతని ముఖంలో సుళ్ళ తిరిగిపోతున్న బాధావేదనలను చూసి రజని కళ్ళగూడా అప్రయత్నంగానే చెమర్చినాయి. గిరుక్కున తిరిగి వెళ్ళిపోయి తన గదిలో మంచంమీద పడిపోయింది.

కొంచెంసేపు విశ్శబ్దం తరువాత బొంగురు బోయిన గొంతుతో "నేను రాకుండా ఉంటే బాగుండేది, గోపీ! ఇలా అని తెలీలేదు. పొరపాటు జరిగిపోయింది. సరే. అంతా మరిచిపోండి. ఇక వెళ్తున్నాను" అంటూ లేచాడు విజయ్.

గదిలో కూర్చున్న రజని గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. 'అప్పుడే వెళ్ళిపోవడమేమిటి? ఏమని వెడుతున్నట్లు? తనతో ఒక్కమాటైనా మాట్లాడడేమిటి! ఈరోజు తన మనస్సు అతని మీద ఉన్న అక్కసంతా తీర్చుకోవాలనుకుంది. మరి అవకాశమేది?..... అప్పుడే వెళ్ళిపోతా నంటాడేమిటి!' ఆమె గుండెలు గుబగుబ లాడినాయి.

"అదేమిటి, విజయ్! వచ్చినవాడివి వచ్చినట్లే వెడతావా!.... నేనేంచేసేది చెప్పు! నిన్నెంత బ్రతిమలాడాను? చివరికి నీవు బ్రతికివున్నావని తెలిసినంతవరకు రజని తిరిగి వివాహానికి ఒప్పు కోలేదు. నీకోసం ఎంత వాకబుచేసినా తెలియక పోయేసరికి నీవు......"

"ఆ బాంబింగ్‌లో చనిపోతేనే బాగుండేది, గోపీ! బ్రతికి ఉన్నందుకు చూడు ఎంత బాధో! సరే కానీయ్. ఒకజీవిని అన్యాయంగా రంపపు కోత పెట్టినందుకు నాకిది శిక్ష అను కుంటాను."

రజని తన గదిలో కూర్చుని ఈ మాటలు వింటూనే ఉంది. ఆమెకు ఆశ్చర్యంవేసింది— యుద్ధంలోకి వెళ్లి కరుకుతేలవలసిన మనిషి యిలా తయారై వచ్చాడేమిటి? తనను ఒక్క మాటైనా అనడు. న్యాయమని కాకపోయినా లోకరీతిగానైనా కసిదీర్చుకోడానికి నిందించ డేమిటి? నిందిస్తే తాను దులిపివేయాలని ఎంతగా వేచి ఉంది! .......ఎంత సరళ స్వభావు రాలు అని నలుగురూ అనుకునే తనలో ఎంత ద్వేషం! ఎంత కసి! ఎంతమంట! అయినా, అతని కన్నీరు తుడవాలనిపిస్తుందేమిటి తనకు! హృద యాంతరాళాల్లో ఈ బాంధవ్యాల ప్రభావ మేమిటి? తానతనికి మేనమరదలు. పైపెచ్చు... అయినా అతణ్ణి మనస్సులో తలచడానికిగూడా వీలులేదు. ఇంకా ఏ ఇతర పురుషుణ్ణయినా అన్నగానో, తమ్ముడుగానో, ఇతర వరసలోనో భావించవచ్చు. కాని ఇతణ్ణి ఎలా?..... ఎలా?....

"నిన్నుచూసి నీమాటలు వింటుంటే నిన్ను అందామనుకున్న మాటలు అనలేక పోతున్నాను, విజయ్. అంతా మరిచిపో!" అన్న మాటలు విని ఉలిక్కిపడింది రజని.

"అవును. అంతే. అంతా మరిచిపోవలసిందే. అందర్నీ మరిచి పోవలసిందే. లేకపోతే నేను మానవుడుగా మనలేను, గోపీ!"

'ఎంతమంచివాడు! ఎంత నీతిమంతుడు!' రైల్లోనే గ్రహించింది తాను. వివాహవ్యవస్థపై ఎంతటి బలమైన విశ్వాసం! ఎంత నిస్వార్థ మైన ఆచరణ! ఎంతటి మనోనిగ్రహం! ఆనాడు అతని ఊహాంచలాల్లో మెదులుతున్న భాగ్యశాలినిని తానెంతో అభినందించింది, ని ఇప్పుడు దూషిస్తున్నది రజని.

"రెండు రోజులు ఉండి వెళ్ళు, విజయ్!" అన్న గొంతు విన్పించి అతని జవాబుకోసం తహ తహ లాడింది రజని మనస్సు.

"అసలు ఇక్కడే ఉండిపోదామని వచ్చాను. కాని ఉండదగిన యోగ్యతమాత్రం నాకులేదు. మీకెవ్వరికీ బాధ కలుగకపోయినా, ఒక్క వ్యక్తికి మాత్రం ఇక్కడ నా ఉనికి కంటక ప్రాయంగా ఉండవచ్చు."

"లేదు. రజని ఒప్పుకోబట్టే నీవు ఇంతసేపు ఇక్కడ ఉండగలిగావు."

"ఆమె యెప్పుడూ నాకంటే పైమెట్టు లోనే ఉంది. జీవితాన్ని సరిగా అర్థంచేసుకొని తీర్చి దిద్దుకుంటుంది. ఆమెకి నా ఆశీర్వాదం తప్పక ఇస్తాను."

"నీవు రజనితో మాట్లాడవచ్చు. నేను నిన్ను విశ్వసిస్తున్నాను. ఆమె ఆ గదిలో ఉంది."

అడుగుల చప్పుడు విని నీళ్ళు నిండిన కళ్ళు పైకెత్తి చూసింది రజని. విజయ్ తన చేయెత్తిన ప్రశాంతంగా ఉన్నాడు.

"రైల్లో ఒకసారి యాపిల్ పండిచ్చి ఆశీర్వ దించావు. ఇప్పుడు నన్నేమని ఆశీర్వదించగలవ్, విజయ్!"

"అప్పుడు పాటివ్యక్తికి సాధారణంగా ఇచ్చే రీతిలో ఇచ్చాను. ఇప్పుడు ఆత్మీయురాలైన రజనికి అని తెలిసి అదే ఆశీర్వాదాన్ని నిండు మనస్సుతో ఇస్తాను."

అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడి గింది రజని: "నీలో అభిమానం, లజ్జ, ఉక్రోషం ఇవేమీలేవా?"

"ఒకప్పుడు ఉండేవి. ఇతరులను నాశనంచేసే టంతగా ఉండేవి. కాని, యుద్ధంలో ప్రాణా లరచేత బెట్టుకుని భార్య భర్తకి గాకుండా, తల్లికి బిడ్డగాకుండా, చెట్టూపుట్టలూపట్టి పారి పోయే దయనీయ సన్నివేశాలను చూశాక నాలో యీ గుణాలను ఆవరించుకుని ఉన్న చెడు అంతా క్షాళితమైపోయింది. నీకు కలిగిం చిన మనోవేదనకి సిగ్గుపడ్డాను. ఒక ఆడదాని పాటి విచక్షణ, విజ్ఞత లేకపోయిందే అని ఉక్రోషపడ్డాను. నా పద్ధతుల్లోని తప్పులనూ, నా ఉద్దేశ్యాల్లోని అమానుషత్వాన్నీ గ్రహించాను. నాకూ ఒక భార్య ఉందని మనస్సులో అభిమాన పడ్డాను...... ఇప్పుడు సంగతి తెలుసుకోకుండా ఇలా వచ్చినందుకు సిగ్గుపడుతున్నాను. వచ్చి మంచిగానే వ్యవహరించానని గర్వపడుతున్నాను. తప్పంటావా, రజనీ?"

"నీకు మనస్సులో ఏమీ బాధగా లేదా?"

"లేదు, రజనీ! ఇటీవల ఇటీవల నీకు జీవి తంలో నావల్ల సంభవించిన కష్టాలను తొల గించి నీకళ్లల్లో చిరునవ్వులు చిందించాలనే అభిలాష నా ప్రాణాలపై ఆశకంటేగూడ ఉధృతమైంది. కాని భగవంతుడు నా ప్రమే యం లేకుండానే నీకు జీవితంలో ఆవేదనని



'జో జో జో! ముద్దులగోకులబాలా!'

చిత్రం—కె. రాజయ్య సిద్దిపేట)

తొలగించాడు. విశాఖపట్నం ప్లాట్‌ఫారంమీద మీ ఇరువురిలో పొంగిపోయిన సంతోషాన్ని, మీ మనస్సులలో మధురానుభూతికి కళ్లలో నిండిన తన్మయత్వాన్నీ ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకుని నన్ను నేను ఆదుపులో పెట్టుకుం టున్నాను."

చంద్రం ప్రసక్తి రావడంతో రజనిమాటలు గొంతుకలోనే నిలిచిపోయినాయి. విజయ్ బయ టకి వెళ్లిపోయాడు. ఆ రాత్రికి అనూరాధ రజనిని వేయి కళ్లతో కాచుకుని కూర్చుంది. రజనికి ఆ రాత్రంతా నిద్దురలేదు.

నాలుగు రోజుల వరకు రజనిలో ఏకోశానా ఉత్సాహం కనిపించలేదు. అనంతమైన విచారం ఆమెను క్రమ్మివేసింది. 'విజయ్ రాకపోతేనే, అతణ్ణి గురించి తెలీకపోతేనే బాగుండేది' అని రెండు మూడు సార్లు అనుకుంది. అయిదవ

# స్వర్ణ సార్థక్యము

టి. వి. ఎమ్. అయ్యవారు

విశ్వపూజ్యులు దేవతల వలు
విగ్రహమ్ముల వెల్గులీనిన
వేదవిప్రుల అంగుళుల పా
విత్ర్యసంపద దేజరిల్లిన,

పూర్వరాజుల మస్తకమ్ముల
ముకుటమై ఖరి కీవి నెఱపిన,
కలికిచూపుల జగము లేలెడి
చెలుల మేనుల దళుకు చూపిన

అబ్ధితనయకు ననుగుపుత్రులు
నైన వణిజుల యిండ్ల నాడిన,
పంటపొలముల జూచుకొను భూ
స్వాములను సొక్కింప జేసిన,

ఇంత సార్థక్యమ్ము మహి నీ
వెన్నడైనను గాంచినావా!
ఇంత గరువపు జీవితము నీ
కెన్నడైనను నబ్బెనా!
పశుబలమ్మున బైకివచ్చెడి
పరులధర్మపు గత్తివాదర
జీల్చిచెండెడి మా భటాళికి
సేమమును చేకూర్చగంటివి.
మా మనస్సుల మాసిపోయిన
మధుర జాతీయాచ్ఛ భావన
నమృతదీపిక చందమున నీ
వరసి వెల్గింపంగమంటివి.
పేదవారల నిన్నియుగములు

పిప్పిచేసిన నీ మహోఘము,
నేడు తొలగెను నీ శరత్తున
నిజము నల్లనిమబ్బు పోలిక.
స్వర్ణలక్ష్మి! నేటితో నీ
బ్రతుకు సార్థక్యమ్మునందెను,
మా మహోవీరాగ్రణుల శే
మమున కీగతి నుపచరింపగ.
నీ మనోహర దీధితుల మా
నేలపై బ్రసరింపనీయుము!
నీ పదాంగదరవములను మా
నేతలిక మార్మోగనీయుము.
స్వర్ణలక్ష్మి! ధర్మలక్ష్మి!
చారితార్థ్యము మించగన్. *

## శ్రుతితప్పిన బ్రతుకు

వాడు రజనికి ఆడపిల్ల పుట్టింది. అన్నా, వదినా ఊపిరి పీల్చుకున్నారు, రజని ఇక తేరుకుంటుందని.

చంద్రానికి నాలుగు రోజుల తర్వాత కవరు వచ్చింది విప్పితే అందులో—

"..... చనిపోయాడనుకున్న విజయ్ తిరిగి వచ్చాడు. వెళ్లినప్పటి తీరుగానే తిరిగివస్తే నాకీ క్షోభ ఉండేదిగాదు. చాల ఉత్తముడై తిరిగి వచ్చాడు. సంస్కార హృదయుడై ప్రవర్తించాడు. నేను మిమ్మల్ని వివాహమాడడాన్ని, మీ విశాల హృదయాన్ని ఎంతో మెచ్చుకున్నాడు. ఇదే నాకు యమయాతనగా పరిణమించింది. అన్నగాని, మీరుగాని, ఆఖరికి విజయ్‌గాని అన్యాయ్యంగా, తగుమాత్రపు స్వార్థదృష్టితో నా పట్ల వ్యవహరించి ఉంటే నా మనస్సుకి ఎంతో ఊరట కలిగిఉండేది. న్యాయం కొట్టే దెబ్బనుండి అన్యాయం నీడలో తలదాచుకొనే దాన్ని. కాని నాకానీడపట్టే దొరకడంలేదు. కొన్ని అనివార్య పరిస్థితులవల్ల తొమ్మిదేళ్ల వయస్సులోనే వివాహిత, తరువాత భర్తచేత నిరాకరింపబడి, అతని ముఖమే సరిగా గుర్తులేని చెల్లెలి జీవితం ఎండి మోడైపోకుండా, ఆమె స్త్రీత్వం సార్థకం కావాలనే మంగళప్రదమైన భావాలుగల అన్నయ్యది అన్యాయమా? అన్ని పరిస్థితులూ విని, విశాలహృదయంతో స్వీకరించి నా స్త్రీత్వాన్ని సార్థకంచేసిన మీది అన్యాయమా? తన తప్పును తెలిసికొని తను అన్యాయం చేసిన భార్యని ఏలుకోవాలనే సద్బుద్ధితో తిరిగివచ్చి జరిగింది చూసి 'మీరు బిడ్డా పాపతో అన్యోన్యంగా ఉండండి' అని దీవించిన విజయ్‌ది అన్యాయమా? ఎవ్వరిదీ అన్యాయంగాదు. అందరివీ న్యాయాలే. మహా బలవత్తరమైన న్యాయాలు; సమాన బలంగల న్యాయాలు.

"కాని ఈ విచిత్రం చూడండి. సమానబలంగల ఈ న్యాయాలు పరస్పరం ఘర్షించుకుంటూ నా హృదయాన్ని పలగగొట్టి వేస్తున్నాయి. తానేమీ చేయలేని పరిస్థితుల్లో తాను ద్వేషించలేని, త్రోసివేయలేని ఒక సువ్యవస్థిత సంప్రదాయం, తాను అలవాటు పడిపోయిన ఒక సామాజిక ఆచారం, తన రక్తంతో సమ్మిళితమైపోయిన ఒక మత విషయికమైన నమ్మకం, కౌటుంబికమైన తన చిన్ననాటి చెలిమి, మతం ఆమోదముద్ర పొందిన ఒక మధురబంధం ఒకప్రక్క— కాలగతిలో మార్పును పొందిన ఆ మతంచేతనే అంగీకరింపబడినదీ, విజ్ఞానవంతమైన తన యౌవనంలో ఏర్పడ్డ ధార్మికమైన దైహిక, ఆత్మీయానుబంధం ఒకప్రక్క! వీటి సమాకర్షణలో, సంఘర్షణలో నేనేమైపోతున్నానో నాకు అంతుబట్టకుండా ఉంది. అయితే ఒక్కటిమాత్రం చెప్పగలను. రజని ఏమైనా కావచ్చు. ఆమె జీవితగతి ఏ అనూహ్యమైన మలుపుల్లోకో తిరిగిపోవచ్చు. కాని మన యిరువురిమధ్య దాంపత్య సంబంధమైన పవిత్ర బంధం ఉంది. వివశింపజేసే మధురానుభూతులు ఉన్నాయి—ఆ బంధం అపవిత్రం కాదు. ఆ అనుభూతులు చేదెక్కవు. మీరు సాధ్యమైనంత త్వరగా వచ్చేయండి.

మీ
రజని."

ఉత్తరం పూర్తిచేసి, పర్సు జేబులో వేసికొని, తలుపు తాళంవేసి, బయలుదేరాడు. వాకిట్లో అడుగుపెట్టిన చంద్రాన్నిచూసి గోపాలరావు కళ్లు తుడుచుకున్నాడు.

"ఏమైంది, గోపాల్? రజనికి......."

"రజని స్లీపింగ్ పిల్స్ తిని ఆత్మహత్య చేసుకుంది" అని కుప్పకూలిపోయాడు గోపాలరావు.

★